నలుగురు కలిసీ పొరుపులు మరిచీ చెయ్యాలి ఉమ్మడి వ్యవసాయం ||2||

నలుగురు కలిసీ పొరుపులు చేస్తే ఉమ్మడి వ్యవసాయం మన కిస్తుందెక్కువ ఫలసాయం

ఇది రైతులకెంతో సదుపాయం ॥ నలుగురు ॥

నలుగురుఒక సంసారం వందెకరాలను పండించటమే అరుదుకదా అది భరించలేని బరువు కదా

పది కుటుంబములు వెయ్యెకరాలను సాగు చెయ్యడం సులువు కదా ॥ నలుగురు ॥

మహారాజులూ జమిందారులూ మచ్చుకు దొరకని కాలంలో ఈ ప్రజలే ఏలే రాజ్యంలో ॥2॥

ఇతరుల కష్టం దోచుకు తినడం ఇకపై సాగే పని కాదు ॥ నలుగురు ॥

ఇదియే సూత్రం ఒక్కడూ మాత్రం భూమిని గుత్తకు కొనరాదు కడు సోమరిపోతై మనరాదు

నేలా నీరూ గాలీ వెలుగూ కొందరి సొత్తని అనరాదు అవి అందరి హక్కై అలరారు ॥ నలుగురు ॥

ఒకొక్క వ్యక్తీ సమస్త శక్తీ ధారపోసి పనిచెయ్యాలి ధన ధాన్యరాశులే పెంచాలి ॥2॥

కూటికి గుడ్డకు లోటులేక తనకవసరమైనవి పొందాలి ॥ నలుగురు ॥

www.teluguLyrics.org



Contributed By: Narayana Swamy